మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# చెరువులను సుందరికరిస్తాం

- పునరుద్ధరణ, మురికి నీటి నిర్మూలనకు సమగ్ర చర్యలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- అమృత్ 2.0 పథకం ద్వారా రూ.202.42 లక్షలతో చెరువుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన.. పాల్గొన్న ఎంపీ డీకే అరుణ
- అదనంగా రూ. 4.75 కోట్లు వెచ్చించి ఎర్రగుంట చెరువు సమగ్ర అభివృద్ధి

చెరువుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి డికె అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్5, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా అమృత్ 2.0 పథకం కింద చెరువుల పునరుద్ధరణతో పాటు మురికి నీటి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా రూ. 202.42 లక్షల వ్యయంతో పట్టణంలోని చెరువుల అభివృద్ధి, మురికి నీటిని పట్టణం నుంచి బయటకు తరలించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలో మురికినీరు నిల్వ కాకుండా బయటకు పంపించేందుకు సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్ట్ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్బన్ లోకల్ బాడీల భాగస్వామ్యంతో మూడు స్థాయిల పరిపాలనా వ్యవస్థ ద్వారా పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో ఎర్రగుంట పరిసర ప్రాంతం అస్తవ్యస్తంగా ఉండేదని, ప్రస్తుతం సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా దేవాలయం పరిసర ప్రాంతం అభివృద్ధి చెంది, ప్రజలు సులభంగా చేరుకుని పూజలు నిర్వహించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ముఖ్యంగా మురికి నీరు ఎర్రగుంట చెరువులోకి చేరకుండా దారి మళ్లించే చర్యలు చేపట్టామని, ఎంపి డికె అరుణతో కలిసి ఈ పనులకు..2.02 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. అదనంగా భవిష్యత్తులో రూ.4.75 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దేందుకు వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి ప్రదేశాలు, హరిత వాతావరణం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సాయంత్ర సమయంలో సురక్షితంగా వచ్చి విశ్రాంతిగా గడిపే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.అలాగే పెద్ద చెరువులోకి కూడా మురికి నీరు చేరకుండా నిరోధక చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్‌టీపీలు (సేవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్) నిర్మాణం కూడా అమృత్ పథకంలో భాగంగానే చేపడుతున్నట్లు వెల్లడించారు. భూసేకరణలో కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని త్వరలో పరిష్కరించి పనులను పూర్తిచేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్‌ను నెంబర్ వన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కట్ట మైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్ మ్ణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ గారు, కార్పొరేటర్ వెన్నెల రఘు, నాయకులు మైత్రి యాదయ్య, శ్రవణ్ కుమార్, రమేష్, గోపాల్ యాదవ్, రాకేష్ పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

- భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు
- మంత్రి వాకిటి శ్రీహరి

బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి డా. వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్‌రోడ్డులో పశుసంవర్ధక యువజన క్రీడా శాఖా మంత్రి వాకిటి శ్రీహరి బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహనేత, బాబు జగ్జీవన్ రామ్ అని మంత్రి డా. వాకిటి శ్రీహరి కొనియాడారు. సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిర స్థాయిగా నిలిచిన మహానుభావుడని మంత్రి అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, సామాజిక న్యాయం అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని తెలిపారు. దేశ నిర్మాణంలో, వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదని మంత్రి శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రప్రభుత్వం సామాజిక న్యాయం సాధనలో కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి ఆకాంక్షించారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి, మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి, మండల అధ్యక్షుడు గణేష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు మహేష్, వెంకటేష్, నాయకులు కావలి తాయప్ప ,నీలాగౌడ్, జి.నీలప్ప, చెన్నయ్య గౌడ్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, నాయకులు

**నారాయణపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతవాది మహానేత బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వం సహకారంతో షెడ్యూల్ కులాల ఎస్‌సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎఏంసీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని గుర్తు చేశారు1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలపైపోరాటం ప్రారంభించారు. స్వాతంత్రం అనంతరం కేంద్రమంత్రిగా పలుకీలక పదవులు నిర్వహిస్తూ దేశఅభివృద్ధికి విశేషంగా సేవలం దించారు. ముఖ్యంగా వ్యవసాయం, రక్షణ, కార్మికరంగాల్లో ఆయన చేసిన సంస్క రణలు దేశానికి మేలు చేశాయి 1971లో జరిగిన ఇండో పాక్ వార్1971 సమయంలో రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ విజయం లో కీలకపాత్ర పోషించినట్లు వక్తలు పేర్కొ న్నారు. దళితుల అభ్యున్నతి కోసం జీవితాం తం కృషి చేసిన ఆయనను బాబుజీ" అని ప్రజలు ప్రేమతోపిలిచేవారని తెలిపారు. సమా నత్వం,న్యాయం,ప్రజాసేవ అనే విలువల ను ఆయన తన జీవితంతో చాటి చెప్పారని కొని యాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేష్ ఘాట్,మహేష్, భరత్, ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల సభ్యులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత ఆచరణలోపెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

# యుద్ధం వద్దు శాంతి కావాలి

- ప్రొఫెసర్ హరగోపాల్
- పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో యుద్ధ వ్యతిరేక సభ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** యుద్ధం వల్ల సామాన్యులు, చిన్న వ్యాపారులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని యుద్ధం వద్దు శాంతి కావాలి అంటూ పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సీనియర్ సిటిజన్స్ భవనంలో (ప్రపంచ శాంతి కోసం) యుద్ధ వ్యతిరేక సభను పాలమూరు అధ్యయన వేదిక ఏర్పాటు చేసింది. ఈ సభలో కల్లూరి భాస్కర్, ప్రొ॥ బి.హరగోపాల్ ,కవి రచయిత స్కైబాబ, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ॥ బి.విజయ్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ యుద్ధం వలన దేశ వ్యాప్తంగా కూలీలు, దిన కార్మికులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని, చిన్న చిన్న వ్యాపారులు, గ్యాస్, పెట్రోల్, డిజిటల్‌పై ఆధారపడి పోటీచేస్తున్న వారికి పనిలేకుండా పోతున్న సందర్భాలు,మన వాళ్లు ఇతర దేశాల్లో పనిచేసే వారి ఉద్యోగాలు పోయే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఈ యుద్ధం కేవలం అమెరికా సామ్రాజ్యవాదం కొరకే చేస్తున్నది తప్పా ఇతరత్రా కాదని పలువురు తెలిపారు. రక్తపాతంతో, చిన్న పిల్లల ప్రాణాలుతీయటం,నివాస గృహాలపై బాంబులు, రాకెట్ లాంచర్స్ ద్వారా నాశనం చేయడం ఏమాత్రం సరియైన కాదని ప్రస్తుతం అమేరికా, ఇజ్రాయెల్ తమ ఆధిపత్యాన్ని, ఆర్థిక లాభాల కోసం చేస్తున్న యుద్ధమిది అయినా ఇది మతానికి ప్రతీకగా చూపుతూ ప్రపంచ దేశాలు గ్రూపులుగా ఏర్పడే పరిస్థితిని అమెరికా తీసుకొని వచ్చిందని తెలిపారు. నేడు అమెరికా వ్యాప్తంగా చదువుకున్నవారు,మేధావులు లక్షలాది మంది నిరసనలు చేస్తున్నా ట్రంప్, ట్రంప్‌తో అనుబంధం ఉన్న దేశాలవారంతా నోర్లు విప్పడం లేదని విమర్శించారు. పరిస్థితి తమదాకా వస్తేతప్పా స్పందించ లేని పరిస్థితుల్లో కొన్ని దేశాలు ఉన్నాయని, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు యుద్ధాన్ని వద్దని పోరాడాలని కోరారు. ఎం.రాఘవాచారి, తిమ్మప్ప, కేసీ వెంకటేష్, వెంకటేశ్వర్లు, అశోక్, ఎం.వెంకటరాములు,వెంకట్ రాములు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా మొక్కజొన్న కొనుగోలు

**రైతన్నలు దళారీల బారిన పడొద్దు: ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి**

మొక్కజొన్న నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బందులు లేకుండా ముంద స్తుగానే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే కూచు కుల్ల రాజేష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్నకు కనీస మద్దతు ధరగా రూ.2,400 చెల్లిస్తూ, రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే రైతులకు ఇబ్బందులు కలగ కుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని, మార్కెట్ యార్డులో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు అని రైతులు నేరుగా ప్రభుత్వ కేంద్రాల్లో పంటనుఅమ్ముకుని గిట్టుబాటు ధరపొందవచ్చు అన్నారు. రైతన్నలు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ,రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంవారికి అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యేసూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ రమణారావు, పిఏసిఎస్ సీఈఓ రవికుమార్, సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు, మాజీ చైర్మన్‌వెంకటస్వామి,చంద్రగౌడ్, వాల్యనాయక్,నజీర్,అమృత్‌రెడ్డి, తిరుపతయ్య ,బాలరాజ్ పరశురాములు, సిబ్బంది రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

# నేడు వాకాథాన్

**మహబూబ్‌నగర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీ శాఖ ద్వారా "సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం " అనే అంశంపై ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రం లోని ఎస్.ఎస్.గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు వాకాథాన్.. నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి.ఆనంద్ రావు తెలిపారు. .లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా కలెక్టర్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు, అంగన్‌వాడి వర్కర్ లకు ఫుడ్ సేఫ్టీ పై శిక్షణ,ఫుడ్ సేఫ్టీ ట్రైనీలకు సర్టిఫికెట్‌ల ప్రదానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- బాబు జగ్జీవన్ రామ్ పోరాట స్ఫూర్తి ఆదర్శం : కలెక్టర్ కుష్బూ గుప్తా
- ఆయన సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకం : ఎస్పీ జానకీ
- మహబూబ్‌నగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘన నివాళి

జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద విప్ యెన్నం, మేయర్ మమత

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకే తాము పనిచేస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.మహబూబ్ నగరంలోని అంబేద్కర్ కళాభవన్‌లో స్వర్గీయ డా. బాబు జగ్జీవన్‌రాం 119వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రాం అతి పిన్న వయసులోనే స్వాతంత్ర్య భారత తొలి కార్మిక శాఖ మంత్రిగా సేవలందించారని గుర్తు చేశారు. అలాగే బంగ్లాదేశ్ విమోచన యుద్ధం సమయంలో రక్షణ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించి దేశానికి విశేష సేవలు అందించారని, అదేవిధంగా వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేసి భారతదేశాన్ని ఆహార ఉత్పత్తిలో అగ్రగామిగా నిలబెట్టడంలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. మహబూబ్ నగర్‌లో అన్ని వర్గాల, మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించే సౌహార్ద వాతావరణాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. అవసరమైన నిధులను తీసుకువచ్చి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఉర్దూ ఘర్‌కు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ, సంబంధిత అధికారులు ఇరు వర్గాల ప్రజలను చర్చకు కూర్చోబెట్టి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎస్సీ హాస్టళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, తన స్వంత నిధులతో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు అందించి వారి భవిష్యత్తును మెరుగుపరచడం తమ లక్ష్యమని తెలిపారు. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు అందరం కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అంశంపై తాను ఇప్పటికే తగుచర్యలు తీసుకున్నట్లు తెలిపారు.గత సంవత్సరం కొంతమంది విద్యార్థులకు ఆ అవకాశాలు కల్పించామని వివరించారు. అనంతరం కులాంతర వివాహం చేసుకున్న రెండు జంటలకు ఆర్థిక సహాయం అందజేశారు.బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయమని మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూగుప్తా అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ యొక్క పోరాట స్ఫూర్తిని, ఆయన దళితులకు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన చేసిన సేవలు మనందరికీ ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని,ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని సూచిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమానహక్కుల సాధనకు ఆయనచేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటితరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ సూచించారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, ముడా చైర్మన్ లక్ష్ మ్ణ్ యాదవ్,నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ ఎంపి ప్రవీణ్ కుమార్, నాయకులు మైత్రి యాదయ్య, కంచిమి లక్ష్ మ్ణ్, మల్లె పోగు శ్రీనివాస్ , బోయపల్లి నరసింహులు, మంత్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తీరని గ్యాస్ కష్టాలు

- సిలిండర్ల కోసం వినియోగదారుల బారులు

సిలిండర్ కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు

**నర్వ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** గ్యాస్ కొరత లేదు...మీ ఇండ్ల వద్దకే గ్యాస్ సిలిండర్లు చేరుస్తామని ఓ వైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో మాత్రం ఏ మార్పు కనబడటం లేదు. గ్యాస్ సిలిండర్లు గ్రామాలకు రాకపోవడంతో ఖాళీ గ్యాస్ బండను భుజాన వేసుకొని ఏజెన్సీల వద్దకు చేరుకోక తప్పడం లేదు. అయినా కూడా తిప్పలు తప్పడం లేదని ఆయా గ్రామాల వినియోగదారులు వాపోతున్నారు. ఆదివారం నర్వ మండల కేంద్రంలోని శ్రీ సాయి భగవంత్ ఇండియన్ గోదాం వద్ద గ్యాస్ కోసం బారులుదీరారు. గంటల తరబడి గ్యాస్ కోసం ఎండలో పడిగాపులు కాయాల్సి వస్తుందని వాపోయారు. ఏజెన్సీ వారు వినియోగదారులకు కనీస సౌకర్యాలు నీడ,తాగునీరు కూడా కల్పించలేదని పిల్లాపాపలతో వచ్చిన వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మందికి మొబైల్ ఫోన్‌లకు ఓటీపీలు రాక బుకింగ్ కావడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు ఇవ్వకపోవడం తో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. నాలుగైదు రోజులకు ఒకసారి సిలిండర్లలోడు రావడంతో వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదు. సంబంధిత అధికారులు చొరవ చూపి గ్యాస్ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మార్క్ ఫేడ్ కేంద్రాల్లో మొక్కజొన్న విక్రయించి మద్దతు ధర పొందాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

తుమ్మన్ పేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, ఏప్రిల్5 ప్రభాతవార్త:** రైతులు మధ్య దళారుల బారిన పడకుండా మార్క్ ఫేడ్ కేంద్రాల్లో మొక్కజొన్న పంటను విక్రయించుకోని మద్దతు ధర పొందాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ రైతులకు సూచించారు. ఆదివారం సాయంత్రం తుమ్మెన్‌పేట గ్రామంలో మార్క్‌ఫేడ్ వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొండనాగుల వారిచే ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్న పంటనుమధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నను విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర క్వింటాలకు రూ.2500 పొందాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి క్వింటాలుకు రూ.500లు బోనస్సు అందించిందని ప్రజా పాలన ప్రభుత్వం -మిగతా3లో..

# సమస్యలు గుర్తించి.. పరిష్కరించి..

- హ్యాపీ సండేకు విశేష స్పందన
- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- న్యూటౌన్ చౌరస్తా వద్ద 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ

చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నగరంలోని న్యూటౌన్ చౌరస్తా ప్రాంతంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా న్యూటౌన్ చౌరస్తా వద్ద హాపీ సండే కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాలు,పట్టణాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం జూన్ 2 వరకు కొనసాగుతుందని తెలిపారు. అలాగేపట్టణంలో ప్రతి ఆదివారం "హ్యాపీ సండేస్" కార్యక్రమాన్ని ఉదయం సుమారు మూడు గంటల పాటు నిర్వహిస్తున్నట్లు వివరించారు. -మిగతా3లో..

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి

**● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల ఏప్రిల్5, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని సామాజిక సమస్యల పరిష్కారానికి, అన్ని రంగాల్లో అభివృద్ధికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ముందుకెళదామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ఉప ప్రధానిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతినీ పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దూర దృష్టితో దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటిపిల్లలకు, భవిష్యత్తు తరాలకు తెలియాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సీనియర్ సిటిజన్లు, చిన్నారుల సంక్షేమానికి అన్ని సంఘాల నేతలు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. విద్యాపరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులు బడి మధ్యలో మానివేసే పరిస్థితులను రూపుమాపాల్సి ఉందన్నారు. సెన్సెస్‌కు సంబంధించి మే మొదటి వారం నుంచి ఇండ్ల గణన చేపడుతున్నామని, వచ్చే ఏడాది జనాభా గణన చేసే నాటికి జిల్లా అక్షరాస్యతలో మెరుగుపడేలా అన్ని సంఘాల నేతలు సహకరించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని కోరారు. ఇటీవల జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని, చిన్నారులపై అఘాయిత్యాల నివారణకు కృషి చేయాల్సి ఉందన్నారు. ప్రతినెల చివరి శనివారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, ఎక్కడైనా అంటరానితనం ఉన్నట్లు తెలిస్తే విజిలెన్స్ కమిటీ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు వక్తలు కోరినట్లు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు, అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని, ఇండోర్‌స్టేడియం వద్ద ఉన్న సమస్యలను, ఇతర డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బ్రిటిష్ వారి నుంచి దేశానికి విముక్తి కలిగించేం దుకు పోరాటం చేసినట్లే, జిల్లా సమస్యలను పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పలు సంఘాల నేతలు తెలిపిన సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, పలురాజకీయ పార్టీల నేతలు, ప్రజా సం ఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నేతలు ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ పాటలతో అల రించారు. అలాగే ఐడిఓసి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పలు ప్రజాసంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, హాజరైన సామజిక నాయకులు

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 1908 ఏప్రిల్ 5న బీహార్ లో జన్మించారు. చిన్న వయ సులోనే కార్మికశాఖ మంత్రిగా పని చేశారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజల కోసం పోరాటం చేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. అణగారిన వర్గాల అభ్యుద యానికి కృషిచేసిన భారతదేశం గర్వించదగ్గ ధళిత నాయకులు సంఘ సంస్కర్త అని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయా లను కొనసాగిస్థామని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వైస్ ఛైర్మెన్ శంకర్, రాష్ట్ర మాజీచైర్మన్ గట్టు తిమ్మప్ప, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీఎంపీపీ విజయ్, మజి మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ బాబర్, చంద్రశేఖర్, గోవిందు, మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, నరహరిగౌడ్, మహేష్ వ్యవసాయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఆనంద్ గౌడ నాయకులు బంగి సుదర్శన్, మోసిన్, ఇలియాస్, గోవిందు, ధర్మ నాయుడు, నర్సింగ్ రావు చంద్రశేఖర్, గంట రమేష్, గాంధీ, మన్యం, రాజు, చిరు, రామచంద్రుడు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

**● మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా**

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న రహమతుల్లా

**ఆత్మకూర్ ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదల పాలిట వరంగా ఉందని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు తదితరులు అన్నారు. ఆదివారం రోజు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో పేదలకు వైద్య సదుపాయాలను ఎల్లవేళలా కొనసాగించాలని ఉద్దేశంతో కొనసాగుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురికి మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్న విషయాన్నిగుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు 11 లక్షల రూపాయలముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శి తులసి రాజు యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు గోవుల తరలింపు

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం భక్తులు కానుకల రూపేనా స్వామివారికి సమర్పించిన కోడెదూడలను ఆదివారం హన్వాడ మండలం చిన్నదర్పల్లి లోని శ్రీ లక్ష్మీ గోశాల కు నాలుగు గోవులను తరలించడం జరిగిందని దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, ఏప్రిల్5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని కిష్టా రెడ్డి కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 5లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులను స్థానిక సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ సత్యనారాయణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కాజామియా తదితరమండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తి పుణ్యక్షేత్రాన్ని కాపాడుకుందాం

క్వారీకి వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి పుణ్యక్షేత్రాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి భక్తుని పై ఉందని శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం శ్రీ కురుమూర్తి స్వామి గుట్టల్లో ఒకటైన శేషాద్రి గుట్ట లో క్వారీ ఏర్పాటుకు వ్యతిరేకంగా చిన్నచింతకుంట, కురుమూర్తి గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. క్వారీ ఏర్పాటు వల్ల పర్యావరణం, వన్యప్రాణులకు తీవ్రనష్టం కలుగుతుందన్నారు. అతి పురాతనమైన శ్రీకురుమూర్తి పుణ్యక్షేత్రం పవిత్రత దెబ్బతినడమే కాకుండా బ్లాస్టింగ్ వల్ల స్వామివారి గర్భగుడి అదిరే ప్రమాదం ఉందని వెంటనే క్వారీ ఏర్పాటుకై అనుమతులను ఇవ్వరాదని వారు తెలిపారు. ఈ సంతకాల సేకరణలో ఆయా గ్రామాల ప్రజలు, హిందువులు, యువకులు క్వారీ కివ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాభద్రత-పోలీసు బాధ్యత అవగాహన కార్యక్రమం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

**బాలానగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ప్రజా భద్రత–పోలీసు బాధ్యత కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు తిరుమలగిరి గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు, మహిళలను ఉద్దేశించి సురక్ష పోలీసు కళాబృందం, షీటీమ్ సభ్యులు ఆటలు, పాటలు, సందేశాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్‌మాట్లాడుతూ పోలీసుసేవలను గ్రామాలు, పట్ట ణాలు, మారుమూల ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ చేయడం, చట్టాలపైఅవగాహన కల్పించడం, నేరాల నివారణలో ప్రజలను చైతన్యవంతం చేయడం లక్ష్యమని తెలిపారు. పోలీ సుల ఉనికి ప్రజల భద్రతకోసమేనని, చట్టబద్ధంగాజీవించే వారు భయపడాల్సి న అవసరం లేదుఅని అన్నారు. వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడంసమాజ అభివృద్ధికి ఆటంకమని, అసాంఘిక శక్తులను అణచివేయడంలో పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**నారాయణ పేట, ఏప్రిల్5 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో చిన్నారి తేజశ్రీపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బిపిఓ డబ్ల్యూటీవైఎల్ పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. బసిరెడ్డిపల్లి గ్రామంలో మార్చి 31 రాత్రి ఈ దారుణం చోటు చేసుకుందని తెలిపారు. మూడేళ్ల చిన్నారిని అపహరించి అత్యాచారం చేసిహత్య చేయడం సమాజాన్ని కుదిపేసింద న్నారు. వారం రోజులు గడిచినా నిందితులను పట్టుకోలేక పోవడం పోలీసుల వైఫల్యమని విమర్శించారు. మహిళలు, చిన్నారులకు రాష్ట్రంలోభద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, మద్యం, డ్రగ్స్ కారణంగా ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని, నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటేరాష్ట్రవ్యాప్తంగాఆందోళనలుచేపడతామని హెచ్చరించారు.

## జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం

**● మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్**

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా డా. బాబు జగ్జీవన్ రామ్ పోరాటం చేసారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వివక్ష రహిత సమాజం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన పని చేసారని పేర్కొన్నారు. వారి కార్యాచరణ నేటికీ ఆదర్శనీయమని, అంటరానితనం అనే దురాచారం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసిననాడే, డా. బాబు జగ్జీవన్ రామ్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కార్పొరేటర్లు శరత్ రెడ్డి, సత్యం, రమేష్ నాయక్, మధుమోహన్, సీనియర్ నాయకులు నరేష్, సిద్ధిక్, అనంత రెడ్డి, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**● డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్**

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దేశ ఉప ప్రధానిగా, రక్షణ, కార్మిక, వ్యవసాయశాఖ మంత్రిగా బాబుజగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బాబుజగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతే ధ్యేయంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు, సంస్కరణకర్త బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ చౌరస్తా లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, , నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి, అజ్మత్‌అలీ, ఎండి. తాహెర్, ప్రవీణ్ కుమార్, జే.చంద్రశేఖర్, గులాం జహీర్, పీర్ సాధిక్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత

**● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి**

**బిజినేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** సామాజిక సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి కొనియాడారు. పూలే అంబేద్కర్ చౌరస్తాలోభారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు ఘన నివాళి అర్పించారు. ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. దళిత బహుజన సంఘం నాయకులు మంగి విజయ్ మాట్లాడుతూజగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలు ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లోజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, సర్పంచ్ ఇందిరా, గంగన మోని తిరుపతయ్య, మహేష్, నరేందర్ గౌడ్ ,గోవింద్ నాయక్, చంద్ర గౌడ్ అమృత్ రెడ్డి, రాము ,మల్లేష్ ,బాలరాజ్, వాల్యా, రామచందర్ ,మాన్య ,వినీత్, దశరథం పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఆత్మకూర్ ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి ఎం.వి.రామన్ పాఠశాలల అధినేత మొగిలి శ్రీధర్ గౌడ్ తదితరులు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా సంఘసంస్కర్తగా వెలుగొందుతూ కులరహిత సమాజ ఏర్పాటు కోసం అహర్నిశలు పాటుపడిన జగ్జీవన్ రామ్ యువతకు ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాడని పలువురు పేర్కొన్నారు. జగ్జీవన్రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలోఎమ్మార్పీఎస్ నాయకులు అజపాక లక్ష్మణ్ ఆత్మకూర్ పట్టణ బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జానకిరాములు మున్సి పల్ కౌన్సిలర్ దండు శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు అజపాక మాసన్న, గాలి పంపు శ్రీనివాసులు, తదితరులతోపాటుగా పలునాయకులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**దామరగిద్ద, ఏప్రిల్5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మన్నె సురేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాటాడుతూ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. కుల రహిత సమాజం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన ఆదర్శ నాయకుడు అని అన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూసమానత్వం, సోదరభావం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ బక్కనర్సప్ప, గ్యాంగ్ హనుమంతు, వెంకటప్ప, కర్రెప్ప, మన్నె భీంషప్ప, మాణిక్యప్ప, జోషి, హనుమంతు, శ్రీనివాస్ పెద్దింటి, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాజీ ఉప ప్రధాని, రక్షణ మంత్రి, సమానత వాది బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించడం అంటే దేశంలో లౌకిక వాదాన్ని కాపాడటం, కుల వివక్ష తను రూపుమాపడం, భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో మత విద్వేషాలు లేని సమానత్వ భారతం అనే నిర్మించడం, కుల మతాలన్నీ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండేటట్లు చూడటమే వారికి అర్పించే ఘనమైన నివాళులు అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్యలు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ 119వజయంతి వేడుకలను టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే రవికుమార్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య, జిల్లా కార్యదర్శి ఎం. వేణుగోపాల్, ఎం శ్రీనివాస్, వివిధ మండలాల నాయకులు చిన్నయ్య, అయూబ్, శంకర్‌నాయక్, సి రాములు, బోరు కృష్ణయ్య, శంకర్ బాబు, కథలయ్య, హనుమంతు నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్, జావేద్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**బీసీ సమాజ్, కుల సంఘనాయకుల ఆధ్వర్యంలో :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి బీసీ సమాజ్, కులసంఘ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కేవలం జాతీయ స్థాయి నాయకుడు మాత్రమే కాదు అత్యంత సమర్థుడైన పరిపాలనా దక్షుడైన బహుజన మహానేత అని పేర్కొన్నారు. అణగారిన వర్గం నుండి ఎదిగి దేశంలోని అత్యున్నత పరిపాలనా స్థాయికి చేరిన ఆయన జీవితం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్, గాయకుడు గోపాల్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బిటిఎఫ్ అధ్యక్షుడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపసర్పంచ్ పూజారి నర్సింలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు టాకీ రాజు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర సమర యోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడిగా గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తూ, సమాజఅభివృద్ధికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పూజారి నర్సింలు, వార్డు సభ్యులు జట్రం గోపి, శివరాజ్, జుట్ల సత్యనారాయణ, ఉసేనప్పా, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాకిరాజు, కుందేలు వెంకటేష్, జోగు వెంకటయ్య, గుర్రం రాజు, జడల బాలరాజ్ తదితర అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**భూత్పూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారత మాజీ ఉపప్రధాని, దళితనేత బాబు జగజ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకల్ని భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన బడుగు, బలహీన వర్గాల సంక్షేమ కోసం, అలుపెరగని కృషి సల్పిన గొప్పసంఘ సంస్కర్త బాబు జగజ్జీవన్‌రామ్‌అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఉపసర్పంచి భాగ్యశ్రీరమేష్, వార్డు సభ్యులు వసంత చెన్నయ్య, శశిబాబు, పెద్దశివ, నవీన్, ఈటె రామ కృష్ణ, జోగు నారాయణ, మధుకర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి షాకీర్, శివరాజ్, తిరుపతయ్య, శశిబాబు పాల్గొన్నారు.

**తాటిపర్తిలో:** భూత్పూర్ మండలం తాటిపర్తిలో మాజీ ఉపప్రధాని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ జగజ్జీవన్‌రామ్ 119వ జయంతిని సర్పంచి ఎండి హబీబాఫసియొద్దిన్‌తో పాటు పంచాయతీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవల్ని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచులు ఎండి ఫసియొద్దిన్, ఆకుల వెంకటయ్యలు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రామ్ దళితుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి మద్ద రాఘవేందర్, పంచాయతీ సభ్యులు గోపి లక్ష్మినారాయణ, మద్ద అరుణనర్సింహులు, కొత్త సునీతఅంజనేయులు, వంగూర్ చిన్న యాదయ్య, వంగూర్ లవయ్య, బాల్‌రాజ్, మరికంటి నర్సింహులు, గోపి నర్సింహులు, జక్కుల నరేందర్, మిద్దెల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుపై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి న్యాయవాదుల కృతజ్ఞతలు

ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన న్యాయవాదులు

**దేవరకద్ర, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని ఎమ్మెల్యే స్వగ్రామం దమగ్నా పూర్ గ్రామంలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి రావడం పై న్యాయవాదులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ముఖ్యంగా ఈ చట్టం తీసుకు రావడంలో కీలకపాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని వారి నివాసంలో కలిసి న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్, నారాయణపేట, దేవరకద్ర నియోజకవర్గ ఆత్మకూరు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు, సభ్యులు ఇతర అడ్వకేట్లు హాజరైఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. న్యాయవాదుల రక్షణ కోసం తీసు కొచ్చిన ఈ చట్టంవారికి భద్రతను కల్పించడమే కాకుండా న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని వారుపేర్కొన్నారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఈసందర్భంగా న్యాయ వాదుల సభ్యులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాదవులు సంఘటిత శక్తిగా ఎదగాలి

**యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** యాదవులు సంఘటిత శక్తిగా ఎదగాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్ సూచించారు. యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అంజన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ముఖ్య తీర్మానాలు తీసుకున్నారు. ఏప్రిల్ 13న బీపీ మండల్‌వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ఏప్రిల్ 14న విజయో త్సవ సభ నిర్వహించి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్‌ను సన్మానించాలని, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్లుగా, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో కౌన్సిలర్లుగా ఎన్నికైన యాదవ ప్రజాప్రతి నిధులను కూడా సన్మానించే కార్యక్రమం నిర్వహించాలని పలు తీర్మానాలను నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలుయాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక యాదవ సమాజానికే కాకుండా మొత్తం బీసీ సమాజానికి మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో శ్రీకృష్ణ ఎడ్యు కేషనల్ ట్రస్ట్ పేరుతో యాదవ విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, మహబూబ్‌నగర్ అర్బన్ ప్రెసిడెంట్ జి. రవి ప్రకాష్ యాదవ్, దేవరకద్ర నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి యాదవ్, జగన్ మోహన్ యాదవ్, గుడిసె యాదయ్య యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, రాజేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నాగరాజుయాదవ్, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ**

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** జడ్చర్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యా చరణలో భాగంగా 24వ వార్డు లో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులను ఎ,బి,సి, డి అనే నాలుగు గ్రూపులుగా విభజించి జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్‌పైనా పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్ర మానికి న్యాయ నిర్ణేతగా పురుషోత్తం యాదవ్ వ్యవహరించగా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలిక అదృశ్యం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్5 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల పరిధి లోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదృష్టమైన సంఘటన చోటు చేసుకుంది. శ్రీరంగాపూర్ మండల ఏఎస్ఐ మన్యపు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం కాలేజీకి వెళ్తానని చెప్పి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ మన్యంపు రెడ్డి తెలిపారు.

## దేవరకద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సద్దాం తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దేవరకద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సద్దాం తండ్రిని వారి నివాసంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సద్దాం తండ్రిని పరామ ర్శించికుటుంబ సభ్యులను ఓదార్చివారిఆరోగ్య పరిస్థితి గురించివివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తామని హామీఇచ్చారు. ఎమ్మెల్యేవెంబడి కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘ వేందర్‌రెడ్డి, ముస్లింసోదరులు, వివిధగ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన దేవరకద్ర జట్టు

**దేవరకద్ర, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని లాల్కోటలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో పల్లమర్రి జట్టు పైన దేవరకద్ర క్రికెట్ జట్టు గెలుపొందారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండల అంబేద్కర్ కాలనీవాసులు, యువకులు, విజేతలుగా నిలిచిన దేవర కద్ర జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆటగాళ్ల సమిష్టి కృషి పట్టుదల, అద్భుత ప్రదర్శనతో ఈ విజయాన్ని సాధించారు. జట్టు సభ్యుల ప్రతిభకు ఇది నిదర్శనం అన్నారు. ఇలాంటి విజయాలతో దేవరకద్రకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో విషయాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో దేవరకద్ర అంబేద్కర్ ఎస్సీ కాలనీ యువకులు మల్లేష్ కెప్టెన్, నందు రాజు, రాఖీ, శివ, చంటి, శంకర్, వెంకటేష్, రాజు, అజయ్, గౌతమ్, చందు విజేతలుగా నిలిచారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్5, ప్రభాతవార్త:** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు పాండు రంగారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, హరి కృష్ణ, దళిత సంఘాల నేతలు, బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కొండా విజయ్ కుమార్

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్‌లో రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా మక్తల్ పట్టణానికి చెందిన కొండా విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ప్రస్తుతం నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న కొండా విజయ్ కుమార్ మెజారిటీ సభ్యుల మద్దతుతో రాష్ట్ర తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లో జాయింట్ సెక్రటరీ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన సహచర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంతకు ముందు మక్తల్ పట్టణ అధ్యక్షుడిగా తన సేవలకు గుర్తింపుగా ఈ అవకాశం లభించింది అని అభిప్రాయపడ్డారు.

## బైక్‌పై వెళుతుండగా కంటైనర్ ఢీ కొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ సమీపంలో దండు మలుపు వద్ద రోడ్డు ప్రమాదంలో ఉట్కూరు మండలానికి చెందిన మెకానిక్ చాకలి కృష్ణ తన బైక్ పై వెళ్తుండగా వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టడంతో తలకుతీవ్ర రక్తస్రావం కాగా హుటాహుటిన మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రి మహబూబ్‌నగర్‌కి తరలించడం జరిగింది. ఘటన స్థలికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ, వేదికపై విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి**

**పాల్గొన్న విప్ యెన్నం, మేయర్ గుమల్ మమత**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆదివారం అంబేద్కర్ కళాభవన్‌లో డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీ యుడని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖమంత్రిగా పనిచేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలి పారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్ని శలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి., బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం అనేక పథకాల ను అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంక్ గ్యారంటీ లేకుండా రూ.10 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి అనుసూచి జాతి అభ్యుదయ యోజన (శిలీతిరిత్రి) ద్వారా ఎస్సీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలఅభివృద్ధి, పేదరిక నిర్మూల నకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (విళీసీదిది) ద్వారా తక్కువ వడ్డీతో చిన్న వ్యాపారులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. శిలీ యశస్వి పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా విదేశాల్లో మాస్టర్స్, పీహెచ్‌డీ చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పి.ఎం.దక్ష పథకం ద్వారా ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు నెలకు రూ.1500 స్టైఫండ్ అందిస్తున్నట్లు తెలిపారు. మురుగునీటి శుద్ధి కార్మికుల సంక్షేమానికి కూడా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు చెప్పారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు గ్రామ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు ప్రజాప్రతి నిధులు, అధికారులు కలిసి వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ, బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషిం చారని తెలిపారు. కార్మిక, వ్యవసాయ, రక్షణమంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొని యాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పనిచేయవలసిన అవసరం ఉందనిఅన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాలులేవనెత్తిన సమస్యలను అధికారులతో చర్చించి సాను కూలంగా పరిష్కరించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టళ్లలో మెరుగైన భోజనం, వసతి, ఆర్.ఓ నీటి ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎస్సీ కమ్యూనిటీ హాల్లో, ప్రతి రెండు వార్డులకు ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుచేయాలని లక్ష్యంగాపెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో మేయర్ జి.మమత, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, జిల్లా గిరిజనఅభివృద్ధి అధికారి చత్రూనాయక్, ఇతర జిల్లా అధికా రులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహ నీయుడని, రాజ్యాంగంలో హక్కులను అమలు చేయాలని పోరా టం చేసిన మహనుభావుడని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాం గాన్ని వ్రాస్తే, రాజ్యాంగాన్ని అమలు చేయాలని పోరాటం చేసిన మహనుభావుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వ హిస్తుందని ఈ ఉత్సవాలను వచ్చే సంవత్సరం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనం తరం పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుపాల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, మున్సిపల్ కౌన్సిలర్స్ గౌరీ శంకర్, శైలజా విష్ణు వర్ధన్ రెడ్డి, గోపి శెట్టి శివ, ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, పోలిశెట్టి పల్లి సర్పంచ్ పద్మ పరమేశ్, అచ్చంపేట పట్టణ టౌన్ ప్రెసిడెంట్‌ఖాదర్, కపిలవాయి చంద్రమోహన్, అకుల వెంకటేష్, సుదర్శన్, బహుజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అంబేద్కర్ చౌరస్తాలో:** డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బుక్క పురం మహేష్ మాట్లాడుతూ దేశానికి అపార సేవలు అందించిన మహనేత, స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయ కుడు డా. బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ తో పాటు జిలకర సాంబశివరావు, మాచారం వెంకటేష్, మస్తాన్, శంకర్, పోలే రవి, జగదీష్, పుల్లగుర్ల వెంకటయ్య, ఆంజనేయులు, రాజు, కొండల్, సురేష్‌మాదిగ, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘ నాయకులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో :** మాజీ ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎంపిడిఓ రేవత్‌రెడ్డి, ఉప్పు నుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, డిఎస్పీ అధ్యక్షుడు శ్రీధర్, అంతటిశేఖర్‌గౌడ్, బాలకృష్ణ, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తిరుమ లాపూర్, పెద్దాపూర్, ఉప్పరి పల్లి, కంసానిపల్లి గ్రామాలలో మాజీ ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** నవ భారత నిర్మాత, సామా జిక న్యాయ పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం దేవరకద్ర నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని బాబూ జీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన నేత కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. "సమానత్వం లేని స్వేచ్ఛ అర్థరహితం" అని నమ్మిన బాబూజీ, అంటరానిత నం, కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషిం చిన కీలకపాత్రను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రస్తావించారు. బాబూజీ క్రమశిక్షణ, దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, స్వేచ్ఛా, సమానత్వాలు, వెల్లివిరిసే సమసమాజ స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే జిఎంఆర్ స్పష్టం చేశారు.

## అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- అగ్రహారం పొట్లపల్లిలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో సమా నత్వం, న్యాయం, సోదరభావం నెలకొల్పేందుకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుత తరానికి అంబే ద్కర్ ఆలోచనలు తెలియజేయడం ఎంతో అవసరమని, ఆయన చూపిన దారిలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పేదల సంక్షేమం, సామా జిక న్యాయం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

- ఆలయ అభివృద్ధికి పది లక్షలు అందిస్తాం
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

శ్రీశివపార్వతుల కళ్యాణోత్సవంలో ఉత్సవమూర్తులకు పూలమాలంకరణ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామ సమీపంలో గల స్వయంభుగా వెలిసిన శ్రీ రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను దేవస్థాన చైర్మన్ సురేందర్ రెడ్డి దంపతులు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అక్కడ ఆలయ అర్చకులు మిథున లగ్న శుభ పుష్కరాంశమున శ్రీ శివపార్వతుల కళ్యాణాన్ని కమనీయం ..రమనీయంగా జరిపించారు. ఈ కళ్యాణ మహోత్స వానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. వేద పండితులు ముత్యాల తలంబ్రాలు ఉత్సవ విగ్రహాలపై పోసి శివయ్య పార్వతి మెడలో తాళికట్టే సన్నివేశాన్ని ఆలయ అర్చకులు భక్తులకు చూయించి అమ్మవారికి తాళికట్టే సన్నివేశం భక్తులు తన్మయానికి గురిచేసింది. కళ్యాణం మహోత్సవంలో శివపార్వ తుల ఉత్సవ విగ్రహాలకు ఎమ్మెల్యే దంపతులు పూలదండలు వేసి స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీశివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షిస్తే శివయ్య అనుగ్రహంతో సకల పాపాలు తొలుగుతాయని ఆయన తెలిపారు. శ్రీ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి గాను పది లక్షల రూపాయలు అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకుఉచిత అన్నదాన తీర్థప్రసాదాలను అందజే శారు. సాయంత్రం కళ్యాణమూర్తులైన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ పర్సన్ కుమారస్వామి, ఆలయ కమిటీ సభ్యులు ప్రభు లింగం, ఆత్మలింగం, గుబ్బ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు వీరేశం, శ్రవణ్ కుమార్, కోటేశ్వర్ ,భక్తులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మొక్కజొన్న విక్రయించి మద్దతు ధర పొందాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రభు త్వంలో రైతులను ఆదుకో వడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుం దని ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన పంటను విక్రయిం చుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కొండనాగుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిఇఒ రాజ వర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్‌రెడ్డి వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్‌లో దేవాలయ కమిటీ ఎన్నిక

**జడ్చర్ల, ఏప్రిల్5, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలోని నసురుల్లా బాద్ గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీని ఆది వారం గ్రామ సర్పంచ్ నిర్మల బాలస్వామి మరియు పి, విజయ్ ప్రవీణ్ వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా: ఉండే కోటి సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పి, సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారి పెద్ద శ్రీనివాసులు, కోశాధికారిగా బుద్ధ సముద్రం శివ, ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలవిసర్జన చేయరాదని ఇంటింటి ప్రచారం

**గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత : సర్పంచ్ గౌని కవితరాధకృష్ణరెడ్డి**

**గద్వాల ఏప్రిల్5, ప్రభాతవార్త:** గ్రామంలో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదని, గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గద్వాల మండలం బీరెల్లి గ్రామంలో ఆదివారం ఉదయం ఈ కార్యక్రమానికి నాంది పలి కారు. గ్రామ సర్పంచ్ కవితరాధాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామం లోని పలు వీదులలో పర్యటిస్తూ బహిరంగ మలవిసర్జన నిషేధం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని, బీరెల్లి గ్రామాన్ని పరి శుభ్రంగా ఆరోగ్యవంతమైన, అత్యంతసుందరీకరంగా, తీర్చిదిద్దాల ని సర్పంచ్ అన్నారు. బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిష్టా త్మకమైన కార్యక్రమంగా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా చేయడమే గ్రామ పాలకులలక్ష్యం అని ఆమె అన్నారు. బీరెల్లి గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బీరెల్లి గ్రామపంచాయతీని బహిరంగ మలవిసర్జన, వ్యర్థరహిత గ్రామంగా మార్చడం గ్రామ పంచాయతీ ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా బీరెల్లి గ్రామంలో ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రతను తమవిధిగా భావించి గ్రామ అభివృద్ధి లో పాల్గొంచుకోవాలని కోరారు. ప్రతిఇంటికి మరుగుదొడ్డి ఉండేట ట్లు చేయడమే కాక దానిని వాడుకునే విధంగా చేయడం కూడా గ్రామపంచాయితీ బాధ్యతఅన్నారు. బీరెల్లి గ్రామ ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం వెంటనే ఆపివేయాలి సూచించారు.

## ఆలయ నిర్మాణదాతను సన్మానించిన యువకులు

**దామరగిద్ద, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రం లోని నూతన శిరిడి సాయి ఆలయ నిర్మాణదాత, గ్రామానికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే ఆపద్బాంధవుడు వన్నాడి వెంకటప్పను గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా యువకులు కొనియా డారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి ఆయన వంతు సహకారం కొనసాగించాలని కోరగా, వన్నాడి వెంకటప్ప సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, పెద్దింటి నరేష్(అడ్వకేట్), అద్దన్ భూపాల్‌రెడ్డి, బక్క వెంకటప్ప పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన దామరగిద్ద తండా మాజీ సర్పంచ్

**దామరగిద్ద, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని దామరగిద్ద తాండాలో తెలంగాణ జాగృతి పార్టీలో కొత్తగా చేరికలు చోటుచేసుకున్నాయి. తాండా మాజీ సర్పంచ్ బాబు నాయక్, ఉప సర్పంచ్ సీతూ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 35 మంది తాండా వాసులు పార్టీకి చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు గవినొళ్ల శ్రీనివాస్ సమక్షంలో వీరందరిని పార్టీలోకిఆహ్వానించారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవినొళ్ల శ్రీని వాస్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల సాధన కోసం కవిత అక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ కవిత అక్కకు మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అలాగే పార్టీలో చేరిన బాబు నాయక్, సీతూ నాయక్‌లను అభినందిస్తూ, ఇతర సభ్యులకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మాజీ సర్పంచ్ బాబు నాయక్ మాట్లాడుతూ, కవిత అక్క నాయకత్వంలోపార్టీఅభివృద్ధికి తనవంతుకృషి చేస్తానని తెలిపారు.

## సమస్యలు గుర్తించి.. పరిష్కరించి..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాల్లో పిల్లలు, పెద్దలు కలిసి యోగా, క్రీడలు, సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆరు నుండి అరవై సంవత్సరాల వయస్సుగల ప్రజలు ఉత్సాహంగా పాల్గొ నడం విశేషమని చెప్పారు. పట్టణ ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని, అందరూ ఒకే కుటుంబంలా కలిసి మెలిసి పాల్గొంటున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికిసహకరించిన పట్టణ ప్రజల ను అభినందించారు. "హ్యాపీ సండే" కార్యక్రమంలో భాగంగా చిన్నా రులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, కార్పొరేటర్ రమేష్‌బాబు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళ్ళుఅర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ప్రమాణం చేస్తున్న సుధాకర్‌గౌడ్, అరుణ్‌కుమార్

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు.

బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల ,మడికట్టు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు

కడ్మూరు గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు,తదితరులు

చేవెళ్లలోని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని అయన విగ్రహనికి పూల మాలలు వెసి నివాళులర్పించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదద్య

బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పిస్తున్న చైర్మన్ తదితరులు



ఘట్‌కేసర్‌లో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లేశ తదితరులు

# జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిగా ముందుకు సాగాలి

-కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి అర్బన్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిగా ముందుకు సాగాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో ఆదివారం నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ ప్రారంభ దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలందించి, అనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని గుర్తుచేశారు.దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాల అభివృద్ధికి, రిజర్వేషన్ల అమలుకు బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని ఆయనను కొనియాడుతూ, ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**మోమిన్‌పేట్ మండలంలో**

**మోమిన్‌పేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, చిన్న కోల్కుంద గ్రామ మాజీ సర్పంచ్ కొనింటి సురేష్‌లు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంతో పాటు, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల సాధనకు నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కులరహిత సమాజం కోసం జీవితాంతం కృషి చేసి, బడుగు బలహీన వర్గాల ఆదర్శ నాయకుడిగా ఆయన నిలిచారని వారు తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ 1908వ సంవత్సరంలో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు. చిన్నతనం నుంచే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా చేసుకొని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతిచిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాబు జగ్జీవన్‌రామ్ గారు, కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు సురేష్ వివరించారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని వారన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని పిలుపినిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మోమిన్‌పేట్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్, మోమిన్‌పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ గౌడ్, దేవరంపల్లి సర్పంచ్ అశోక్, నాయకులు కే. సురేందర్, సామెల్, రాజు, రవి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో ...**

**షాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ప్రముఖ సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను షాబాద్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు తమ్మలి రవీందర్ జడల రాజేందర్ రాపోలు నర్సింలు వెంకట్ యాదవ్ రమేష్ యాదవ్ రాహుల్ అశోక్ తదితరులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొనియాడారు. అదేవిధంగా మండలంలోని నాగర్ గూడలో పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నాగర్ గూడా సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్, తాళ్లపల్లి సర్పంచ్ స్వాతి మాణిక్యం గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఈగ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య ,నాయకులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి ,గడ్డ వెంకటరెడ్డి, కావలి శ్రీరాములు ,శేఖర్, రఫీక్, ఎండి జహంగీర్ ,సత్యం ,బాలు, నరసింహులు, పరమేశ్వర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల మండలంలో**

**చేవెళ్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలోని మడికట్టు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు, నివాళి సభలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితం, సేవలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి ప్రసంగాలు నిర్వహించారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ న్యాలట గోవర్ధన్, వార్డు మెంబర్ కంకంటి మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ రామస్వామి జయలత బాల్ రెడ్డి, న్యాలట అశోక్, న్యాలట నగేష్, విష్ణు వర్ధన్ రెడ్డి, డీ జగన్, యన్ గణేష్, డి, జశ్వంత్, డి బాలకృష్ణ, మైపాల్ రెడ్డి, నక్క సురేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషి చేయాలి**

**పూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ;** కులరహిత సమసమాజంకోసం కృషిచేసిన బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఎం సురేష్,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు అమీర్‌అలీ పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతీ సందర్భంగా ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు బస్‌స్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడలేని కులవ్యవస్థ భారతదేశంలో ఉండేదని దాని నిర్మూలనకోసం బాబు జగ్జీవన్ రామ్,ఎంతోకృషిచేశారని గుర్తుచేశారు. గ్రామాల్లోని యువత సమసమాజ స్థాపనకోసం కృషిచేసిన బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కె రాములు,వెంకటయ్య,నసీర్,శ్రీహరిచారి, రాములు,యాదయ్య,కుమార్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవల చిరస్మరణీయం**

**-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి**

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవల చిరస్మరణీయమని, ఈయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహనికి పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదద్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమం కోసం దేశ ఆర్థికాభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహాగొప్ప నాయకుడన్నారు. స్వాతంత్ర్య సమరయోదుడు, సంఘ సంస్కర్త రాజకీయ వెత్తగా ఆయన దేశానికి చేసిన సేవల మరువలేవన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గోప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,వైస్ చైర్మన్ రాము గౌడ్,కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి,మండళి కళ్యాణి యాదగిరి, మద్దేల శ్రీనివాస్,క్రిష్ణానాయక్,అత్తెల్లి మనిషా, బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి,అత్తెల్లి అనంద రెడ్డి,శంకర్‌గౌడ్,ఆగిరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి,గంగి యాదయ్య, జంగారెడ్డి, మంగళి యాదగిరి, సంఘం నాయకులు కొజ్జంకి యాదయ్య, కొజ్జంకి సుదర్శన్, కందాద మాణిక్యం, పొట్ట నర్సింలు, అశోక్, కందావాడ బాల్‌రాజ్, సిద్ది రాజు, ఆశోక్, సిద్ది నవీన్,గంగి అభి,ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్ పాల్గోన్నారు.

**కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో**

**కొడంగల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు జూనియర్ కృష్ణంరాజు,యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్‌బాబు అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ బాబు జగ్జీవన్ రామ్ అందరికి ఆదర్శ ప్రాయుడని,నాటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంలో అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా వ్యవహరించి ప్రధానంగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి నూతన వ్యవసాయ పద్దతులు కొనసాగేలా చట్టాలు రూపొందించారని,అలాగే అంటరానితనం పూర్తిగా నిర్మూలన చేయడానికి చిన్న వయస్సు నుండే కృషి చేసి ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని,ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడువాలని వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.అశోక్,ఆనందం,చిన్నయ్య,వెంకటయ్య,రవి,లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లిలో**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర సమర యోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యత, మరియు సోదరభావం పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ వి అంజన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**తలకొండపల్లిలో**

**తలకొండపల్లి ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనం ఆవరణంలో ఎమ్మార్పీఎస్, కుల సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదం కోసం బాబు జగ్జీవన్ రావు ఎంతో కృషి చేశాడని, నిరుపేద స్థాయి నుంచి దాని వరకు ఎదిగాడని, ఎంతోమందికి భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం జగ్జీవన్ రావును మరిచారని ఇప్పటికైనా అతనికి భారతరత్న ఎంతోమందికి భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం జగ్జీవన్ రావును మరిచారని ఇప్పటికైనా అతనికి భారతరత్న బిరుదు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, జిల్లా దళిత నాయకులు డేవిడ్, నాయకులు పోతుగంటి, శ్రీకాంత్, యాదయ్య, నరేందర్ గౌడ్, నారాయణ రమేషు మల్లేష్ పాండు యాదవ్ మల్లేశ్వరి జంగయ్య శ్రీశైలం జయ కుమార్ మల్లేష్ నాగరాజు రాములు, సుధాకర్, తదితరులున్నారు.

**బడుగు, బలహీనవర్గాల జనోద్దరణకు జగ్జీవన్‌రాం కృషి**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దళిత జనోద్దరణకు స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం అందించిన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడ-సర్దార్‌పాపన్న చౌరస్తాలోని డానో కంపెనీ వద్ద ఆదివారం జరిగిన మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుధీర్‌రెడ్డిలతో పాటు డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రాం ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎస్‌సీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎదులాబాద్ డివిజన్ లింగాపూర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు.

**స్వేచ్ఛ, సమానత్వంతోనే దేశాభివృద్ధి**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు వచ్చి పదవులు సిద్దించాయని బీబీనగర్ మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 260వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి సుధాకర్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కులవ్యవస్థను దృష్టిలో పెట్టుకొని దేశ స్థితిగతుల కారణంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్ అంబేద్కర్ అందించిన సేవలను, పోరాటాలను తెలియజేస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ ఉపప్రధానమంత్రి బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ ఈసందర్భంగా జగ్జీవన్‌రాం జీవితచరిత్రను వివరించారు.

## కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

**చౌడపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆదివారం చౌడపూర్ ఊట కుంట దగ్గర వెలసిన కట్టమైసమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. దాతల సహాయంతో త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి , విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపడతామని గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ , ఉప సర్పంచ్ రాజు , శ్రీనివాస్ రెడ్డి , శ్రవణ్,ఉమాపతిరెడ్డి, పాలనర్సింలు,శ్రీనివాస్,వెంకటేష్, కృష్ణయ్య , యువకులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం దోహదం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వేసవికాలంలో బాటసారుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని ఘట్‌కేసర్ మాజజీ జడ్పీటీసీ సభ్యులు సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ పావన్న చౌరస్తాలో లాల్‌బహుదూర్ స్మారక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. యూత్ ప్రధాన

కార్యదర్శి బచ్చు నగేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బాటసారులకు చల్లటి మజ్జిగను అందజేసి దాహర్తి తీర్చారు. వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాంరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో లాల్‌బహుదూర్‌స్మారక యువజన సంఘం అధ్యక్షులు సి.బ్రహ్మం, గౌరవ పోషకులు సింగిరెడ్డి రాంరెడ్డి, గౌరవ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులు మారం లక్ష్మారెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, కోవ యాదగిరి, రాంమోహన్, బోగ అర్జున్, రేసు లక్ష్మారెడ్డి, నోముల నవీన్‌ప్రకాష్, కుమార్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శామీర్‌పేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** శామీర్‌పేటలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (65) మృతిచెందారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేటలో రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేటలో ఎంఆర్ చాయ్ టీ పాయింట్ సమీపంలో రోడ్డును దాటుతున్న సమయంలో ఆర్టీసి బస్సు అతన్ని ఢీకొనటంతో తలకు తీవ్రగాయాలు అయి అక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట నుంచి అలియాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్టీసి బస్సు నెంబరు (టిఎస్07యుబి6177గలది)ఆ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో ఆ బస్సు ఢీకొనటంతో ఆయన మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తి తలకు తీవ్రగాయాలు కావటం, కాళ్లపై క్రష్ కావటంతో ఆ సంఘటన స్థలంలోనే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియలేదని, గుర్తింపు కోసం చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే శామీర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ రాయిని అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## హనుమాన్ దేవాలయానికి విరాళం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 5,(ప్రభాతవార్త):** జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామంలోని నూతనంగా నిర్మాస్తున్న ఆంజనేయస్వామి దేవాలయానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయయాదవ్ విరాళం అందజేశారు. గ్రామస్తుల విన్నపం మేరకు దేవాలయ నిర్మాణానికి దాదాపు నాలుగు లక్షల విలువ గల గ్రానేటు రాయిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం గ్రానైట్ రాయిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్నపేట గ్రామానికి చేరవేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యాద్ హఫీజ్, గ్రామ సర్పంచ్ సుమలత వెంకట్రాములు, జహంగీర్, సలీం,జిల్లెళ్ల వెంకటేష్, రాములు, సత్యం గౌడ్, అమీర్, ఆనంద్ గౌడ్, సోహెల్, మోతిలాల్ నాయక్, నర్సిములు, మంత్రి నర్సిములు,పరిగి శివ, గవిండ్ల శేఖర్, తాండ్ర లక్ష్మయ్య, శివ, రమేష్, చంద్రబాబు,గణపురం నరసింహులు జగదీష్ , గౌస్, మాన్నయ్య, బోలరాజు, బాలరాజ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటే సిరులున్నట్లే

**పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమ సిఎండి శరత్ పిట్టి**

పిట్టి పరిశ్రమలో జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీఎం డి.

**నందిగామ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యమని , ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించుకోగలమని పిట్టి ఇంజనీరింగ్ సిఎండి శరత్ పిటి అన్నారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమలో ఆదివారం బద్రీవిశాల్ పన్నాలల్ పిట్టి ట్రస్ట్ మరియు అగర్వాల్ సేవ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమ సీఎండీ శరత్ బి పిట్టి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్మికులు కుటుంబ సభ్యులతో సమానమని, కార్మికులు బాగుంటేనే దేశాభివృద్ధి జరుగుతుందని, గత కొన్ని సంవత్సరాలనుండి పిట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం తీసిపోని రీతిలో వైద్యం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, పిట్టి ఇంజనీరింగ్ ప్లాంట్ జీఎమ్ వెంకటరమణ, నాగిరెడ్డి, హెచ్ఆర్ జీఎమ్ శ్రీనివాస్, అర్కాదిప్, ఏజీఎమ్ శ్రీనివాస్ రావు, హెచ్ఆర్ రంజిత్, మధు, మహేష్, ప్రభాకర్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

## ముదిరాజ్‌లకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి..

**రంగారెడ్డిఅర్బన్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** ముదిరాజ్ రిజర్వేష్లను పెంచి రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగాల సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తుక్కుగూడలోని ముదిరాజ్ భవన్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.రాష్ట్రం,జిల్లా నలుమూలల నుండి వివిధ శాఖలకు చెందిన ముదిరాజ్ ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ముదిరాజ్ వర్గానికి ప్రస్తుతం ఉన్న బిసి డి వర్గీకరణను బిసి ఎగా మార్చాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.అలాగే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ ఉద్యోగులు ఐక్యంగా పనిచేసి అన్ని రాజకీయ పార్టీల వద్ద తమ హక్కులను సాధించుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాయిళ్ళ ధనరాజ్ ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి రాజమోని మహేశ్వర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాములు ముదిరాజ్, జిల్లా కోశాధికారి సప్పిడి మహేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిల బాలకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాల్వ విష్ణువర్ధన్ ముదిరాజ్, టీజీటీఏ అధ్యక్షుడు డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజమోణి రాజు ముదిరాజ్, తుక్కుగూడ మత్స్య సహకార సంఘం చైర్మన్ కుక్కల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో హక్కులు సాధించుకుందాం..

**షాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** కురుమలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు అన్నారు. కురుమ సంఘం మండల అధ్యక్షులు మద్దూరు పాండు కురుమ ఆధ్వర్యంలో మండలంలోని మల్లారెడ్డిగూడ గ్రామ అధ్యక్షునిగా రంగం ఆంజనేయులు కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పెదేటి సంజీవ కురుమ, రాపోలు రాజేందర్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా గడ్డమీద సత్యనారాయణ కురుమ, సలహాదారులుగా ఒగ్గు భీమయ్య కురుమ, కార్యదర్శిగా బుధారపు కుమార్ కోశాధికారిగా మీసాల రాజేందర్ కురుమ, కార్యదర్శిగా చట్టా రాఘవేందర్ కురుమను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు మల్లారెడ్డి కూడా ఉపసర్పంచ్ మాణిక్యం కురుమ మాజీ ఉపసర్పంచ్ రంగం శ్రీనివాసు మీసాల వెంకటయ్య వార్డు మెంబర్లు తెదేటి జంగయ్య మీసాల మహేందర్ జ్యోతి శ్రీకాంత్ అనూష గోపాల్ కవిత మల్లేష్ యాదయ్య రాపోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.